గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. H. 55 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ } విభవ సంవత్సర చైత్ర బ॥ ౨ శనివారము (ఏప్రిల్ ౧౪-౨౮) { సంచిక ౨౫

తురుష్క దేశము—స్త్రీ యుద్యమము

అనేక పతితమైయున్న తురుష్క జాతి నేడు స్వాతంత్ర్య సౌధమునం దర్శాసనము నధిష్ఠించినది. ఇకని రాష్ట్రీయ మెవ్వరును హీనముగ చూడజాలరు. ఆ దేశమందలి స్త్రీలు శతాబ్దముల నుండి వేల్పాటి పురాతనవిధి నిషేధముల త్యజించి ప్రస్తుత కాలమును గమనించుచున్నారు; అనుసరించుచున్నారు. నిరంతరము కార్య నిమగ్నులై నానాటికి పైరోప్యస్త్రీలతో సమానోన్నతి శిఖరము నధిష్ఠించుటకు ప్రయత్నించుచున్నారు. ఇక వారిని పూర్వాచారము బంధింపజాలదు; పురుషులు స్వచ్ఛ ప్రవృత్తిని స్త్రీని దలంపజాలరు. అంతఃపురములను శేషించి కారాగారముల నుంచజాలరు. వారిప్పుడు గృహద్వారముల దెరచిరి. అంతటితోడ వారి దాస్యము తొలగెను. అనాది నాచరించిన సమస్త బంధనములు త్రెంచివేసి స్వతంత్రులైరి.

ఈ స్త్రీయుద్యమమునకు దీని నాయకురాలు మేడం 'మేడం హాలాయిడ్ హానామ్'. ఈమె నామము ముద్రితమైన ప్రతిపలకమునందు దగ్గరి తెలియును. జగత్తునందెన్ని మార్పులు జరిగినను 'మేడం హాలాయిడ్ హానాయమ్' నామ ధేయము వేగు చుక్కవలెనే వెలుగొందుచు ప్రకాశించు చున్నదే. ఈమె మహోపన్యాసకురాలు. విదుషీమణి. రాజ్యతంత్ర నిపుణ. సంఘసంస్కర్త్రి. ఈమె తుర్కీ స్వాతంత్ర్య సంరంభమునందు చేసిన కార్యమిట్టిదని నిరూపింప శక్యము కాదు. ఒక ఆంగ్ల పాశ్చాత్య విమర్శకుడు మేడం హాలాయిడ్ హానామ్ గారిని "నవ్య తురుష్క స్థాపకురాలని" అని నుడివియున్నాడు.

మేడం హాలాయిడ్ హానామ్ గొప్ప విదుషీమణి. ఈమె అనేక గ్రంథములు రచించెను. ఈమె రచించిన నవలలు తురుష్క దేశమునందత్యధిక ఖ్యాతి గాంచెను. లలిత కళలయందును నిపుణ; సౌందర్యోపాసకురాలు. అయినను కొంతమంది కవుల వలె కేవలము సాహిత్య సృష్టికి (ఆర్టు) కొరకని మాత్రమే విశ్వసించునది కాదు. మానవుల హృదయములందు జాతీయాభిమానము పెంపొందించుటకు కర్తృత్వ పనులకు సాహిత్యసృష్టి సహాయకారిగ ప్రయోజనమని యామె విశ్వాసము. ఆమె రచించిన నాటకములు ప్రతియొక్క నవలయందును ఆమె మహత్తరోద్దేశ్యము దేదీప్యమానముగుచుండును. ఆమె నవలలందుపయోగించు భాషయు భావము నవనవాభిరామము. తురుష్కజాతి యు చిత్రము గాంచగలిగెను. ఆమె సర్వోత్తమ రచనలు, ముఖ్యముగా ఈమె నవలలు తురుష్క యువకుల హృదయములందు సజీవ జ్యోతులుగా వెలుగొందుచున్నవి.

ఈమె యొనర్చిన ప్రచారమువలనను నవలలవలనను జాతీ యౌన్నత్యమునకును స్త్రీపురుష శిష్యులకు సమానభాగ్యములు సమానాధికారములను విశదముగ ఆ దేశీయులెల్లరు బాగుగ గ్రహింపగలిగిరి. స్వాతంత్ర్యమునకును మోనర్కీయ నూతన పద్ధతుల కార్యరంగమునకు నడచిరి. తురుష్కదేశమందు స్త్రీల దుర్దశ యిట్టిదని వర్ణింపనలవి గాదు. జీవితకాలమంతయు గృహములయందే దేవాలయములలో బంధింపబడియుండి పురుషులచేతి కీలుబొమ్మలుగనుండిరి. వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యములనని పూజ్యము. అంతఃపురము వీడి పన్నగ తలయెత్తి సూర్య చంద్రులను దిలకించుటకయినను తగినంత యవకాశములేక యుండిరి. కాని యాదినములు నేడంతరించినవి. ఆ కాలము గడచినది. ఇప్పుడు స్త్రీలు పురుషుల చేయిపట్టుకొని వీధులయందు తిరుగగలరు. నిరుపేదలు, రోగులు మొదలగువారికి సేవ జేయుటకు పరమపవిత్ర కార్యమని తలపోయగలిగిరి. తురుష్క స్త్రీలు ఘోరనరక తుల్యములగు అంతఃపురముల వీడి వెలుపలకువచ్చి దేశసేవ యొనర్చుటకు మార్గమును జూపించిన మేడమ్ హాలాయిడ్ హానామును స్వాతంత్ర్యోపాసకురాలని పూజింపదగును. ఎందరెన్ని విధముల వాదించినను విమర్శించినను కదలక స్థిరముగ నిల్చిన ఈమెయే యుద్యమమునకు ఈ ఫలములనిచ్చినది. సేవ జేయుటకు గడంగెను. ఈమె ప్రారంభించిన తురుష్క దేశమునందు స్త్రీలు పురుషులకు సేవజేయుటకు గడంగగలరు. అంతేగాక స్త్రీలు స్వాతంత్ర్యము నొంది వెలుగొందిన నైపుణ్యముగల దానిగ సేవజేసి మరియు కీర్తిని సంపాదించెను. ఈమె మార్గమునే అనుసరించి పెక్కుమంది విదుషీమణులు రోగులకు సేవజేయుట పరమోత్తమ కార్యముగ భావించి సేవ జేయుటకు నాతినికి మొదలిడిరి. అదియే పరమార్థమని నమ్మి నేడేట సేవ జేయువారు పెక్కురు స్త్రీలున్నారు.

ఈమె అమెరికా కాలేజియందు చదివియుండెను. కాని యందువలన ఈమె జాతీయజ్ఞానము మాత్రమైనను తొలగలేదు. పరమ పూర్వాచార పరాయణులగు కొందరు మహమ్మదీయులు పాశ్చాత్య భావముల నవలంబించుచున్నదని యీమెను కూడ నిందించు వారును లేకపోలేదు. అయినను ఈమెయందు తురుష్క దేశీయులకుగల భక్తిశ్రద్ధలు అపారము. ఈమె రచించిన గ్రంథములందు స్వదేశప్రేమ పుష్కలముగ మేలిమి బోలి ప్రవహించుచుండును. ఈమె మాటలయందే కాదు కార్యములందు కూడ జాతీయాభిమానము వెల్లివిరియును. పెక్కు విద్వాంసులచే అభినందింపబడెను. కొన్ని వత్సరములక్రిందట, ఫ్రాన్స్, ఆంగ్ల పాశ్చాత్య సాహిత్య శాఖలను సంపాదకురాలుగ నుండెను. అందువలన

నిమెను విద్యా శాఖాధికారిణిగా జేర్చిరి. కాని నేడీమెను ప్రస్తుతము టర్కీయందు సుప్రసిద్ధ రాజకీయవేత్తగ పరిగణింపు చున్నారు. ప్రథమమునందీమె జాతీయ విద్యను గూర్చి విచారింప జొచ్చెను. తురుష్కదేశమందు గల పురుషులు స్త్రీలును జాతీయవిద్యా విధానమును నెలకొల్పుట కీమె ప్రథమ కారకురాలు. అయిరోపా మహా యుద్ధమప్పుడు తురుష్క గవర్నమెంటు వారీమెను సిరియా దేశమునకు బంపించియుండిరి. అచ్చటి విద్యా విధానము సరియగు మార్గమున బెట్టుట యీమె కొరకైయుండెను. ఆ కార్యము నీమె మిక్కిలి దక్షతతో నిర్వహించెను.

ఈమె సిరియా దేశమునకేగి యచ్చటి స్థితిగతులను బాగుగ బరిశీలించి యొకటి కాన్‌స్టాంటు నోపులునకు మరలివచ్చి తన యభిప్రాయములను గవర్న మెంటు వారికి దెలియజేసెను. అంతట గవర్నమెంటువారు ఈమె యభిప్రాయములను బరిశీలించి బాగుగ ననుభవముగల మంచి స్త్రీలను నామెకు సహాయమిచ్చి తిరిగి సిరియా దేశమునకు బంపించిరి. వారి సహాయమున హాలాయిక్ సిరియాయందు పెక్కు పాఠశాలలను స్థాపించెను. తలిదండ్రులులేని పిల్లలను కన్న తల్లి వలెను మిక్కిలి బాగుగ పోషించెను. అదివరకీ దేశ పాఠశాలలయందు పరీక్ష భాషయగు ఫ్రెంచి భాషను చెప్పుచుండిరి కాని యీమె యేగి నప్పటి నుండియు పాఠశాలలయందు అరబ్బీ భాషను నేర్పునట్లు జేసెను.

సంఘ సంస్కరణమందీమె భావములు మిక్కిలి యుదార పూరితములు. ఈ విషయమున నీమెకు ... ఏ మతమును భేదము కానరాదు. అనేక వివాహము లొనర్చుకొను పద్ధతిని తీవ్రముగ నిరసించుటయే యామె యొక్క ముఖ్యవ్రతము. ఆమె వ్రాతలయందీ విషయము స్పష్టముగ గాన్పించు చుండును. ఈమెకు కొలది వయసునందే వివాహమాయెను. తదనంతరము ఈమె భర్త మరియొక స్త్రీని వివాహమాడెను. కాని యప్పుడా దేశమందెన్ని వివాహము లొనర్చుకొనినను దప్పులేదు. ఈమె భర్త ద్వితీయ వివాహము చేసికొనుట కంగీకరింపకుండెను. వివాహమాడిన పిమ్మట భర్తయీమెను మిక్కిలి గౌరవించుచుండెను. కాని యీమె యావివాహము నొదలుకొనెను. తదనంతరమొక వత్సరకాలము గడచిన పిమ్మట కాన్‌స్టాంటునోపులునందు గణిత శాస్త్రోపాధ్యాయుడుగనున్న మాలిక్ జాక్ బే యను వానిని భర్తగ గ్రహించెను. ధర్మ సంబంధము నందీమె మిక్కిలి విశాల భావములు గలది. మహమ్మదీయ ధర్మము నీమె గణతంత్రమునకు బోల్చి వ్యాఖ్యానమొనర్చుచుండెను. మరియు మతసంబంధమగు వైరము లీమె కెంత సోకకయుండెను. పరమత సహనమే ఇస్లాం మతమునకు బునాది యని యామె రచించిన గ్రంథములయందు పలుచోట్ల నిరూపించి యుండెను.

ఈమె మిక్కిలి సురూపిణి. గొప్ప వంశమందు జన్మించినది. ఈమె తండ్రి టర్కీ సుల్తానుకు కార్యదర్శిగ నుండెను. అయినను నీమె విమర్శనలకు టర్కీ సుల్తాను గురియగుచుండెను. ఆంగ్ల సంస్కారముల యందు తెలవరకు మునింగియుండు సుల్తాను జాతీయోన్నతి కెప్పుడు వద్దుచెప్పు చుండునను విషయ మామె రచనలయందెచ్చట చూచినను గాన్పించు చుండును. తురుష్క జాతీయాభ్యుదయ చరిత్రయందు మేడమ్ హాలాయిడ్ హానామ్ యను విదుషీమణి యొనర్చిన సేవ యపూర్వము. ఈమె తురుష్క నారీ సంఘ వికాసమున కగ్రదూత.

(గృహ లక్ష్మి)

యాదగిరిపల్లె రయితుల దీనాలాపము

టస్కురు దొరగారు అన్యాయ ప్రవాహమునుండి బీదరయితుల నుద్ధరింపరా?

మిరియాల గూడెము డివిజనలు ఆఫీసరుగారి అక్రమ వర్తనము—

తెలంగానా నాజము సాహెబుగారి ఉపేక్ష—

„లంచమిచ్చిన మంచిది. లేకున్న నష్టపఱచెదము” నని ఆఫీసువారి బెదరింపు.

ష॥ రా॥ రాజశ్రీ

మొతెమద్ సా॥ మాల్గుజారీగారగు టాస్కురు దొరగారి దివ్య సముఖమునకు

వినయ పూర్వకముగ చేయు విన్నపమేమన:

గత సంవత్సరము మేము మిరియాల గూడెము డివిజనల్ ఆఫీసరు గారిచె [illegible] బాధలు గత సంవత్సరము కఱవుచె బడిన యిక్కట్టు లకంటె హెచ్చని జెప్పజాలి యున్నాము. అది యిట్లుండియూరు [illegible]. తేదిన జనాబు నాజం సాహెబు మాలు తెలంగానగారు మిరియాలగూడెం విజయము చేసినప్పుడు డివిజనల్ ఆధికారిగారి అక్రమ కృత్యములచే విధేయులకు కలిగిన యిబ్బందుల [illegible]వరము గ నివేదించుకొంటిమి. మా దుర్దశలను [illegible] విచారణ చేపుదమనిన చేసెద రమ్మని మాకొనరిచ్చి [illegible] తేది యుదయముననే సూర్యాపేటకు వెళ్లిరి. ఆ దారఘ్యతనుండి ఏ విచారణ జరిగి యుండలేదు. డివిజనల్ ఆధికారిగారు అక్రమ వ్రాత (షరా) వ్రాసి సహేతుకముగ బీడువున్న మావి భూములపై [illegible] లకొలది దండుగ రూపాయల గూర్చిన క్పత్యమును శ్రీ నాజం సాహెబుగారు ఖండించక మానిరి. ఉలదరచుచు మాయూరి గిర్దావరును „నీవేల సహేతుకముగ బంజరులను బీడున్నవని షరా వ్రాసితివని జనాబు ప్రశ్నించు చున్నారు. దీనిని పరిశీలించిన „(పొలము) బోయిన మనీరు మీదగూడెము” ఁ యనిన సామెత జ్ఞప్తికి రాకమానదు. డివిజనల్ అధికారి మునిషీలు తమ యాప్తితము నెరవేరినదని యహరహము నందము నొందుచున్నారు. లోగ డివిజను వారు „లంచమిచ్చిన మంచిది, లేకున్నమిమ్ముల నష్టపఱచెదము. మేము అక్రమముగ షరా వ్రాసినదాని ముదాఫ చేయదలచిన వరంగల్లులో చేయవలె. దాంతు ఖర్చులు మాకిచ్చే లంచములకంటె చాల కొరలవు. కావున మేము చెప్పినట్లు లంచము లిచ్చురయితుల మీకు మంచి యుండగలదు” యనిమమ్ముల బెదరించి చెప్పినారు. నన్నమే జయుతియని నమ్మి మేము నరాకరించితిమి.

ప్రస్తుతము మా స్థితిని చూచి డివిజను వారికి అక్రమము లొనర్చుటకు సాహసము హెచ్చు కొనలదని మానమ్మకము. జనాబు నాజము సాహెబుగారిని మిరియాలగూడెము రాకముందు అలగన్న (తాలూకా మిరియాల గూడెము) పటువారి డివిజనల్ ఆధికారి అక్రమ కృత్యముల మీ సన్నిధిలో నివేదించుకొనియుండెను. మీరు గడచేకయొ మా ప్రార్థను మంచి దిగాకనో దేవరవారు స్వయముగ విచారణ చేయక శ్రీ నాజం సాహెబుగారి కొజ్ఞ యిచ్చియుండిరి. వారెంతవరకు విచారణ చేసినది. దేవర వారికి తెలియక యుండదు. ఇతర తాలూకాలలో గాక యీ తాలూకాలోనె ఇంక యీ సేకుల డివిడినల్ ఆధిపతిగారి అక్రమ కృత్యముల సవిస్తరముగ ఋజువు చేయుటకు సిద్ధముగ నున్నారు; కాని విచక్షణ జరగని హేతువుచే వెనుదీయుచున్నారు. దేశమందే యింగ అక్రమములు జరుగుచుండగ దేవర వారు తగుశ్రద్ధ తీసికొనకున్న పర్యవసాన మేమగునో దేవర వారెరుగని వారు గారు. దుష్టుల శిక్షించి కున్నవారు మిగుల చెడుగులై బీదలను ధ్వంసము చేయుట జగద్విదితమే. దేశమందు నలు దెసల అభ్యుదయము కలుగుటకై నొందినమువారు మిగుల శ్రద్ధ పుచ్చుకొనుచున్న తరుణమున మొదట పిలాటి నాటిని కని పెట్టి నివారింపకున్న ఎప్పటికిని దొరతనమువారి యీ ప్రయత్నము నెరవేరదు. బీదజనుల మొర నాలకింపువారెవరు?

దేవరవారు ఇక నెయిన తగు శ్రద్ధ పుచ్చుకొని అలస్యము చేయక మా తాలుకాలో పర్యటన మొనర్చి మామంచి చెడ్డల విచారించి బీద రయితుల అన్యాయ ప్రవాహము నుండి దరిచేర్చ గలరని ప్రార్థించు చున్నాము. „అలస్య వ మృతం విషం” మనుటనో క్తిగదా.

ఇప్పుడే జమాబందీ పని ఆరంభము యగుచున్నది. అక్రమముల డివిజనల్ ఆధికారి షరాల నన్నిటిని దేవరవారు యోచించి వరణచేసి బీద రయితుల ముదాఫ యనెడు ప్రవాహమునుండి కడతేర్చుట ధర్మకర్తవ్యమని యూహించెదరుగాక. అక్రమముగు దండుగలు గూలిన బీద రయితులు ముదాఫ చేయగలరా? ఎంత ధనవ్యయమువున! దేవర వారే విచారించ గలరు. బమాబందీ యయిన పిదప విచారణ చేసిన దప్పిచే మృతినొందిన వానికి తీర్థ మిచ్చినట్లగును. వినయ పూర్వకముగ విన్నవించుట చేయు విన్నప మేమనగ ఆన్యాయమును మొదలంట దొరకి శిష్ట పరిపాలనము జరుగునటుల చేర్పరచ గలరని నమ్ముచున్నాము.

స్థిరవార్తలు

నైజాము గారి కిమాముల సత్కరించుటకై వర్తకులవద్ద బాకీలను, గ్రామములనుండి కోళ్లను వసూలుచేయుట

శ్రీ నైజాము గారి కిమాముల [illegible], మా జంజా సాహ్లు సర్వాయం పేట వేటకు [illegible] గ్రామములలో. అందు ముఖ్యముగా [illegible] మైన సంచలనము కలిగినది. ఇచ్చటి తహసీలుదారుగారగు నవ్వాబు మీరుజనసీరుద్దీన్ ఖాను గారికింగల అధికారదర్పముచే వర్తకులవద్ద, పైన జెప్పిన విషయము [illegible] నుమారు ౨౦౦ రూప్యములవరకు చందాలు వసూలుచేసిరి. ఇదిగాక ఈ తాలూకాలోని ప్రతి గ్రామమునుండి, కోళ్లను, పేటలను సహితము సర్వరాయీ కొరకు వసూలు చేయుచున్నారు. చేసిరి. చేయుగలరు.

రామనవమి

ఈ సంవత్సరము సహితము నిరుటివలెనే, గ్రామస్థులు మిక్కిలి ఉత్సాహముతో శ్రీరామనవమి నోజాన గొప్పఉత్సవము సల్పిరి. ఈ ఉత్సవముకొఱకు ప్రత్యేకముగా దేవాలయములో పందిళ్లు విశాలముగా వేయబడెను. ఆదివారమునాటిరాత్రి హరికథా కాలక్షేపము చేయబడెను. చివరరోజు, ఐర్థవిచక్షణలేక ఎల్లరకు అన్నదానము చేయబడెను. గ్రామవాసులు ఇట్టి ఉత్సాహమునకు మిక్కిలి వంద్యులు.

శ్రీమతి యామినీ పూర్ణతిలకమ్మగారు

సుప్రసిద్ధ దేశభక్తురాలును, కళాశాంతుల సంఘోన్నతికొఱకు పాటుపడుచున్న శ్రీమతి యామినీ పూర్ణతిలకమ్మగారు ఆదేశంభుమునకు వచ్చి, తమున్నతికొఱకు జీవమును ధారవోయుచున్న శ్రీయుత భాస్కర్ల ఈశ్వరుడుగారితో వేంచేసిరి, ఆదివారమునాడు సాయంకాలము ౫ గంటలనుండి శ్రీయుత మాడి రాజా లక్ష్మీకాంతరావు వకీలు గారి ఆధిపత్యమున రామస్వామి కోవెలయందు గొప్ప బహిరంగసభ జరిగెను. సుమారు మూడువందలమంది జనులు హాజరయిరి శ్రీమతిగారు కళాశాంతుల వృత్తి నిరసనము, స్త్రీవిద్య ఖద్దరు గూర్చి మాట్లాడినపిమ్మట భాస్కర్ల ఈశ్వరుడుగారు హిందూ యువతీశరణాలయమునకు సహాయము జేయుడని ప్రేక్షకులను ప్రార్థించిరి. శ్రీయుత మాడి రాజు జనార్దనరావుగారు స్త్రీస్వాతంత్ర్యమును గురించి ఉద్రేకపూరితముగు ఉపన్యాస మిచ్చిరి తదనంతరము అధ్యక్షులుగారు యుక్తి యుక్తముగాను, ఇక్కలి హాస్యరస యుతముగాను ఆత్మోపన్యాసము గావించిరి శ్రీయుత చతుర్వేద వెంకట కృష్ణయ్యగారు శ్రోతలకు వక్తలకు ఉపన్యాసకులకును, మరి ఇతరులకును కృతజ్ఞతను వెల్లడించిరి ఇట్టి సభను సమావేశపరచిన స్థానిక గ్రంథాలయాదికార్యకర్తలు యువతీ శరణాలయమునకు గాను గానుకలును, పరిస్థానికులను కలిపి సుమారు నెబ్బదిరూప్యములు ప్రోగుచేసి శ్రీమతిగారికి అందజేసిరి

కొడంగలులో పోలీసు అధికారిజులుంము

"వందేమాతరం" పత్రిక తెప్పించవలదని శాసించుట

చదువుకొనుచున్న పత్రికను లాగికొనుట.

గడచిన వారమున గుల్బర్గా జిల్లాలోని కొడంగల్లు నందలి శ్రీకళ వాచనాలయమునకు పోలీసు ఇన్స్పెక్టరుగారు దయచేసి, అచ్చట నుండిన "వందేమాతరం" (ఉర్దూదిన) పత్రికను చూచి, ఈ పత్రికను తెప్పించకూడదని శాసించిరి. అచ్చట ప్రేక్షకులకై యుంచబడిన పత్రికను, తమవెంట గొనిపోయిరి.

"వందేమాతరం" పత్రిక నిషేధింప బడినదా?

నిజాము రాష్ట్రమునకు కొన్ని పత్రికలు రాకూడదని ప్రభుత్వమువారు నిషేధించియున్నారు కనుక అట్టివానిలో "వందేమాతరం" పత్రిక కూడ ఉన్నదేమోఅని పలువురు సందేహించిరి ఈ సంగతి గ్రంథాలయోద్యమ వ్యాప్తికై ప్రయత్నించుచున్న నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘ కార్యదర్శిక తెలిసినంతనే, వారు వాచనాలయమునారికి నెంటనే "ఈ పత్రిక మన ప్రభుత్వమువారి వలన నిషేధింపబడినది కాదు" అని తెలియజేసి, అప్పుడే హైదరాబాదులోని సదరు నజావతు కొత్వాలి సుమాకె మాకు లిఖితపూర్వకముగా "లాహోరునుండి వెలువడుచున్న వందేమాతరం (ఉర్దూదిన) పత్రిక నిజాం రాష్ట్రమునకు రాకూడదని ప్రభుత్వమువారు నిషేధించినారా? దయచేసి తెల్పుడు" అని విన్నవించిరి అందుపైన ఆ మహాకమునుండి ఈ క్రింది ఆజ్ఞ వచ్చినది. మూలము ఇంగ్లీషులో నున్నందున దాని తెనుగు తర్జుమా ఈ క్రింద నియ్యబడు చున్నది —

వందేమాతరం పత్రిక నిషేధింప బడినదికాదు!

సంఖ్య ౧౬౫౫ సి. ఐ. డి. తా. ౩ ఏప్రిలు ౧౯౨౮ యం హనుమంతరావు, హైకోర్టు వకీలు గారికి

ప్రియమైన అయ్యా,

మీరు వ్రాసిన సంఖ్య (౪) తారీఖు ౩౦—౩—౨౮ గల జాబునకు ప్రత్యుత్తరముగా తెలుపు నదేమనగా లాహోరు నగరమునుండి వెలువడుచున్న ఉర్దూ దినపత్రిక "వందేమాతరము" అనునది మన రాజ్యములో రాకూడదని నిషేధింప బడలేదు.

తమ విశ్వాస పాత్రుడు,

డిప్యుటీ డైరెక్టర్ జనరల్ పక్షమున, సి. ఐ. డి.



కంటి ఆరోగ్యము

ఎప్పుడును, కొంచెము సేపైనను, మిక్కిలి కాంతి గల వస్తువులవైపు చూడకుము.

వెలుగు బాగుగా నుండవలయును. అది మిక్కిలి ప్రకాశముగా గాని చాల తక్కువ కాంతిగా గాని యుండరాదు. అట్టి వెలుగు మన వెనుకనుండి ఎడమ చేతివైపుగా పుస్తకము మీద పడవలయును. కిటికీవైపు మనము వీపు పెట్టికొని కూర్చుండిన యిట్టి వెలుగు రాగలదు. సరిగా ముద్రపడనట్టివి, చిన్న అచ్చులో ముద్రించినట్టివి పుస్తకములు, కాగితములు చదువరాదు. అచ్చు అక్షరములు 3/50 అం॥ ఎత్తునకు, 1/100 అం॥ వెడల్పునకు తక్కువగా గుండరాదు.

సంధ్య వెలుతురులో గాని సూర్యకాంతిలో గాని చదువకుము. మెరుగైన మిక్కిలి తెల్లకాంతిగల కాగితములు వాడకుము. అవి కండ్లకు చెరుపుచేసి గాభరలిగించును. కండ్లకు తరచుగా విశ్రాంతి నిచ్చుచుండవలయును. పేజీ మార్చునప్పుడెల్ల మరొక దిక్కుగా చూచిన విశ్రాంతి కలుగును. పిల్లల ఆరోగ్యస్థితి ననుసరించి ఆరు లేక ఏడు సంవత్సరములకు లోపుగా చదువునారంభించరాదు. రైలులోగాని, బండిలోగాని ప్రయాణముచేయునప్పుడున్నా, పరుండికొన్నా చదువరాదు.

చదువునపుడు, వ్రాయునపుడు తల, వళ్లు నిలువుగా నుంచవలయును. వంచరాదు కూర్చుండుటకు సౌఖ్యముగా నుండునటుల కుర్చీలు మేజాలు తయారు చేయవలయును. పిల్లలు పుస్తకముల మీదికి వంగవలసిన అవసరముండరాదు. పుస్తకము లమీద పడుచూ చదువుటకూడదని తెలియజేయవలయును. కంటికి 12—18 అం॥ దూరములో పుస్తకముండునట్లుగా బల్లలు తయారు చేయవలయును. మేజాబల్ల 30 డిగ్రీలు ఏటవాలుగా నున్న పుస్తకముమీద పడుచూచదువ నవసరముండదు. బడిపిల్లలలోగూడను, తలవంచుట, కూర్చుండుటలో లోపముచే గల్గును. వెంటనే పిల్లవాడుగాని ఉపాధ్యాయుడుగాని తగుశ్రద్ధవహింపమిచే యివి అలవాటుగా పర్యవసించును.

ప్రకృతిమనకు యీ దిగువ చిహ్నములచే రాబోవు కీడును తెలియజేయగనే తగుశ్రద్ధ తీసికొనుట ఉచితమైన పని. చిహ్నములు—కండ్లవెంటనీరు కారుట, మండుట వెలుగుసహింపజాలకుండుట దురద, ఎరుపు కంటిమీద కురుపులు, కనురెప్పలు వాలుట, ఒక కంటిచిన్నదిగా కన్ను చిన్నదిగా నుండుట, నల్లని వలయము లేర్పడుట, కంటిచుట్టూ ముడుతలు, నత్తి, వణకు, కండ్లార్పుట, తలదిమ్ము, తలనొప్పి, చదువునందు యిష్టము, నిద్రమత్తు, మూర్ఛ, శ్రద్ధగానే పనిచేయలేక పోవుట, త్వరగా కోపగించుకొనుట, నిరవు, విచారము, అలుపు, కండ్లకు 14 అం॥కు మించిన దూరములోగాని సమీపమునగాని పుస్తకముంచి చదువుట, చిన్న అచ్చు రాతలను చదువునపుడు అసౌఖ్యము, నల్లని మచ్చలగుపడుట, మబ్బుకమ్మినటులుండుట కండ్లముందు దారములు వ్రేలాడుచున్నట్లుండుట,

సలహానిచ్చు నేత్రవైద్యుడు, డాక్టరు కె. పి. పోపటు యల్. ఆర్. సి. పి యస్. యల్. (ఎడింబరో).

హార్డీ అండు కంపెనీ, నేత్రవైద్యులు, సులోచనములమ్మువారు. [లండను] జేమ్సుబజారు, సికింద్రాబాదు.

వివిధ విషయములు

మద్రాసు శాసనసభ

ఈ సభలో డాక్టరు ముత్తులక్ష్మిగారి క్రింది ప్రతిపాదనను గావించిరి. బాలురయొక్కయు బాలికలయొక్కయు వివాహయోగ్య వయస్సును వరుసగా ౨౧ సం॥ ౧౬ సంవత్సరములకు హెచ్చింపవలెనని ఈ సభ వారి అభిప్రాయముగా భారత ప్రభుత్వమువారికి తెలియజేయవలెనని ప్రభుత్వమువారికి సభవారు శిఫార్సు చేయుచున్నారు. ముత్తులక్ష్మిగారి ప్రతిపాదనపై దీర్ఘముగ నుపన్యసించుచు, బాల్య వివాహములవలన జాతి క్రమ క్రమముగా క్షీణించిపోవుచున్నదనియు, వితంతువులసంఖ్య హెచ్చిపోవుచున్నదనియు, బాలికలు ఆరోగ్యముచెడి చాల కష్టముల పాలగుచున్నారనియు నుడివిరి. డా॥ [illegible] ప్రతిపాదనను బలపరచిరి. ఈ తీర్మానము ఆమోదింపబడెను.

స్త్రీలవిశ్వ విద్యాలయము

మార్చి ౩౧ న పండిత జవహర్‌లాలు నెహ్రూగారు అలహాబాదునందు స్త్రీల విశ్వ విద్యాలయమునకు శంఖుస్థాపన చేసిరి. ఆ సందర్భమున భారతదేశమున స్త్రీలు విద్యావతులై స్వాతంత్ర్యమును బడసినగాని భారత దేశమునకు విముక్తి లేదని నుడివిరి.

అఖిలభారత అతిబాల్య వివాహ నిర్మూలన సంఘము

శ్రీ మండీరాణిగారు ప్రారంభించుట

అఖిలభారత మహిళా మహాసభవారి ఇటీవలి సమావేశమునందు ఆమోదింపబడిన తీర్మానము ననుసరించి శ్రీ మండీ రాణీగారు అఖిలభారత అతిబాల్య వివాహ నిర్మూలన సంఘమును ప్రారంభించిరి. అతిబాల్య వివాహములను రద్దు చేయవలెనని ప్రజలను బోధించుటకే యీ సంఘమువారు దేశమునందంతటను ప్రజలమధ్య ప్రచారము గావించెదరు. యువకులకు (పురుషులు) ౧౮ ఏండ్లును యువతుల (స్త్రీలు) ౧౬ ఏండ్లును వచ్చువరకును వివాహము చేయగూడదని వీరు ప్రచారము చేసెదరు.

ప్రతి రాష్ట్రమునను ప్రతి సంస్థానమునను ఉప సంఘముల నేర్పరచుటకు ప్రతి రాష్ట్రమునందును ఒక పురుషుని ఒక స్త్రీని వీరు నియమించెదరు. అన్ని విద్యాలయములలోను యీ విషయమును గూర్చి ఉపన్యాసముల నిప్పించుట, కరపత్రములను పంచిపెట్టుట, నిషేధ గీతములను పాడుచు వీధులవెంట తిరుగుటకు బాలబాలిక వర్గముల నేర్పరచుట మున్నగు పనులను వీరు చేయుదురు.

చందా దారులుగా చేరగోరువారు సాలుకు ఒక రూపాయ లియ్యవలెను. ౧౯౨౯ జనవరి ప్రాంతమున వారి కసభ జరుగును. భారతసంఘ ప్రధాన కార్యాలయము ఢిల్లీ సిమ్లా నగరములలో కాలానుగుణ్యముగ నేర్పరుపబడు చున్నది.

అఖిలభారత హిందూ మహాసభ

జబల్పూరులో యీ నెల ౭, ౮, ౯ తేదీలయందు అఖిలభారత హిందూ మహాసభయొక్క ౧౧ వ సమావేశము జరుగును.

ఆంధ్రవిశ్వ విద్యాలయము

జయపురం మహారాజాగారు ఆంధ్రవిశ్వ విద్యాలయము ప్రో ఛాన్సలరుగా నియమింపబడిరని తెలియుచున్నది. వీరు యీ మధ్య రూ ౧ లక్షలు ఎస్. ఆర్. దాసుగారు స్థాపింపనున్న విద్యా సంస్థకు యిచ్చి విద్యాభివృద్ధియందు తమకుగల అభిమానమును వెల్లడి జేసిరి.

భారత సంస్థానాధీశ్వరులు

ఈ వేసవిలో ఇంగ్లండునుండి స్వదేశ సంస్థానాధీశ్వరులు ఇంగ్లాండునకు వచ్చి తా మీయవలసిన సాక్ష్యము నెట్లు యియ్యవలెనో, దేనికి వలసినవలెనో గనుగొనుటకు న్యాయవాదులను సమీపించెదరని వింటర్టన్ ప్రభువు ప్రత్యుత్తరము నిచ్చెను. ఇండియను స్టేట్సు కమిటీ ఎదుట వీరు వలసిన సాక్ష్యమును గూర్చి సలహా దీసికొనుటకు అనధికార రీత్యా వచ్చుచున్నారనిరి. ఈ విషయమై వారు ఇండియా కార్యాలయములోగాని సామ్రాజ్య ప్రభుత్వముతోగాని సంప్రతించెదరు.

బాల్య వివాహముల నిషేధించుట

౧౮ ఏండ్లలోపల బాలురకు ౧౪ ఏండ్ల బాలికలకు వివాహము న్యాయ విరుద్ధము

భారతశాసనసభలో హరివిలాస శారదాగారి ప్రతిపాదన

బాల్య వివాహముల చట్టము

బాల్య వివాహముల నిషేధ చట్టము సెలెక్టు కమిటీవారు నివేదించిన రూపమున ప్రకటించి అభిప్రాయములు తెలుసుకొనవలసినదిగా హరివిలాస శారదాగారు ఢిల్లీ శాసనసభలో ప్రతిపాదించిరి. ప్రజలకు తెలియచేయుటకు ప్రకటింపబడిన గతి ఆరు నెలలలోను యీ చట్టమును దేశములో అన్ని తెగలవారు బలపరచిరి. బాల్య వివాహములను అక్రమములని చెప్పి రద్దు జేయునట్టి క్లాజును తీసివేసి శిక్షార్హములని సెలెక్టు కమిటీవారు వేరొక క్లాజును చేర్చిరి. ఇండియాలో అన్ని మతములవారికిది అనుసరింపదగినదని చెప్పి, ప్రభుత్వమువారి తరఫున హోము మెంబరు సానుభూతి గలిపిరి.

ఈ బిల్లు చర్చకని సభ యెదుట నుండుటచే ఆమోదింపదగినదని గోరి [illegible] చెప్పిరి.

ఎం. కె. ఆచార్యగారు ప్రతికూలముగనుండుట

ఎం. కె. ఆచార్యగారు బిల్లు తిరిగి ప్రకటించుటకు వీలులేదు. సెలెక్టు కమిటీవారు పూర్తిగ మార్చివేయుటవలన తిరిగి ప్రవేశపెట్టవలసి యుండుననిరి. సనాతన ధర్మాభిరక్తులు పలువురి తరఫున తాను బిల్లు నెదుర్కొనుచున్నాననిరి. ప్రభుత్వమువారిని సాంఘిక విషయములందు సంస్కారముజేయు శాసనపరాయణ మత ఆచారముల విషయములలో జోక్యము కలిగించుకొనుటకు ప్రభుత్వమువారి కధికారము లేదు.

మౌల్వీ మహమ్మదు యాకూబుగారు బిల్లును బలపరచుచు బిల్లు అన్ని మతములవారికి వర్తింపజేసినందుకు సంతసము దెలిపి, సంఘ సంస్కారమును శాసనసభ ద్వారా చేయదలచిన శారదాగారి నభినందించిరి.

సర్ హరిసింగు గౌరుగారు యిట్లు చెప్పిరి.—

ఈ దేశములో నేటికి ౨౦౦ మంది బాలికలు ౧౪ ఏండ్లు దాటిన పిదపనే స్వతంత్రులగుచున్నారని వైద్యాభిప్రాయము తెలుపుచున్నది. ఎం. కె. ఆచార్యగారి అభిప్రాయమును నేనంగీకరింపజాలను. శిశుహత్యలను పురిటి చావులను వారించుటకు శాసనము గావించినను ప్రజలు హర్షింతురు.

మున్షి ఈశ్వర శరణుగారు, హిందువులలో నొక వర్గము యీ చట్టమునకు విరుద్ధముగ నుండెను. కాని దీని నంగీకరించువారి యొక్క సంఖ్య [illegible] ఎం. కె. ఆచార్యగారికన్న నెక్కువ హిందూ మతాభిమానిని కాని వారు సూచించిన పద్ధతి హిందూమతమును మరింత బలహీన మొనరించునని చెప్ప సాహసించుచున్నాను అని పలికిరి.

ఘనశ్యామదాసు బిర్లాగారు తాను బ్రాహ్మణాచార పరాయణుడగు హిందువునే అయినప్పటికీ యీ చట్టమును బలపరచుచున్నాననిరి. ప్రభుత్వమువారికి మత విషయములందు శాసించు అధికారము లేదనియు ప్రజలు తిరుగబడుదురనియు ఆచార్యగారు తెలిపిరి. "సతి" కూడ మతాచారములోనిదే. అట్లని సతీ మరణమును ఆచార్యగారు ప్రోత్సహించెదరా?

పండిత మాలవ్యాగారు

తాను సూచించినరీతిని బిల్లు తిరిగి వ్రాయబడినందుకు మాలవ్యాగారు సంతసించిరి. కాని ౧౪ ఏండ్లలోపున బాలికలను వివాహము చేసినచో పూర్వాచారపరులగు హిందువులు పలువురు కలియుగమున వివాహమునకు పదునాల్గేండ్లు నిర్ణయించినచో బాగుండును, ౧౨ ఏండ్లు నిర్ణయించినను గూడ ప్రతిపక్షమువారిని సంతృప్తి పరచవచ్చును. ఆ చట్టము అన్ని సంఘములవారు ఆమోదించినదగును. ౧౨ ఏండ్లకు మించిన పిదపనే వివాహములు చేయు ఆచారము ప్రజల విద్యాభివృద్ధిపై ఆధారపడియుండును. ఈ నూతన శాసనము అమలు జరుగు కొన్నేండ్ల వరకు యీ నియమమునకు విరుద్ధముగ ప్రవర్తించువారికి కారాగృహ శిక్ష విధింపరాదని మాలవ్యాగారు కోరిరి.

కుమార గంగానంద సిన్హాగారు మాలవ్యాగారితో నేకీభవించిరి. బాలికలను అరాజకపు చర్యలనుండి సంరక్షింపవలెనన్నచో పునస్సంధాన ముహూర్త నిర్ణయము యొక్క [illegible] విధించి పిదప ప్రజాభిప్రాయము ననుసరించి [illegible] జేసికొనవచ్చుననిరి.

దివాను చమన్లాలుగారు ౧౬ ఏండ్లలోపల బాలికలకు వివాహము జేయరాదనియు, చేసినచో శిక్ష హెచ్చుగా విధింపవలెననియు, అన్ని వివాహములు రిజిస్టరు జేయుట అవసరముగా నిర్ణయింపవలెననియు కోరిరి.

సెలక్టు కమిటీవారు సవరించిన విధమున, ౧౪ ఏండ్లలోపల బాలికలను, ౧౮ ఏండ్లలోపల బాలురకు వివాహముజేయుట న్యాయ విరుద్ధమని శాసించు బిల్లు ప్రకటింపవలెనను ప్రతిపాదన అంగీకరింపబడెను.

గ్రంథ స్వీకారము

గాయత్రి రామాయణము

నం. ౧౧౧ గ్రంథకర్త వేలూరి రంగధామ నాయుడుగారు కోహినూరు ప్రెస్సులో ముద్రితము. గ్రంథకర్తచే ప్రకటితము.

స్తోత్ర కదంబము

ఏకాత్రింశ [illegible] రామాయణము భాగవతము సంగ్రహముగ వర్ణింపబడినవి. గ్రంథకర్త వేలూరి రంగధామ నాయుడుగారు.

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర చైత్ర బ॥ ౨

శనివారము

రాజ్యాంగ సంస్కరణము

హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణ సంఘమువారికిని, బట్లరు కమిటీ వారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు బట్టి [illegible] విమర్శనములు ప్రస్తుతము [illegible] చేయుచున్నవి. అందు మొదటిది, బట్లరు కమిటీవారు సంస్థానవాసుల భాగోగముల గూర్చి శ్రద్ధయు గైకొనలేదు. [illegible] సంస్కరణ సంఘ [illegible] సంస్థాన [illegible] సంఘ [illegible] స్వతంత్రముగ [illegible] కోరిన [illegible] తిరస్కరింపబడెను. అందుచే సంస్కరణ సంఘమువారొక విజ్ఞాపన పత్రిక [illegible] [illegible] విజ్ఞాపన [illegible] కమిటీ వారు [illegible] విచారించుచు [illegible]. వారి విచారణ [illegible] పాలితుల కష్టసుఖముల గూర్చి [illegible]. వారి [illegible] ననుసరించి ప్రవర్తించుటకే గాని, ప్రజాక్షేమము [illegible] [illegible] నిర్బంధము [illegible].

[illegible] రాజ్యాంగ సంస్కరణావశ్యకత. [illegible] ప్రజలలో [illegible] సంచలనము గలుగుచున్నది. బ్రిటిషు ఇండియాలో ను, మైసూరు, తిరువాన్కూరు, మున్నగు దేశీయ సంస్థానములలోను ప్రజలు [illegible] ని, రాజకీయ స్వత్వములకై [illegible] సలిపి వానిని బడయుచున్నారు. ఈ ప్రాంతములలో నానాటికి ప్రజా ప్రభుత్వము [illegible] సంబంధము [illegible] [illegible] ఫలితముగ ఆ [illegible] ల [illegible] మార్గములబడి [illegible] యుగెత్తు చున్నవి. ఇట్టి [illegible] మన రాష్ట్రమున గూడ [illegible] కాంచి [illegible] ప్రజలలో [illegible] అట్టి ప్రాప్తముకై [illegible] లకై వారు ప్రభుత్వమువారిని వేడికొనుచున్నారు. అట్టి [illegible] లో శాసనసభా సంస్కారము మొదటిది.

వారి కోరికలను ప్రభుత్వమువారు నిరాకరించుటలేదు గాని వానిని అనుగ్రహించుటలో ఆలస్యము జరుగుచున్నది. అందుచేతనే రాజ్యాంగ సంస్కరణ సంఘమువారు, బట్లరు కమిటీని సమీపించి, ఈ స్వత్వముల సత్వర సంప్రాప్తి కొరకు వారిసహాయము నపేక్షింప వలసివచ్చెను. ప్రభుత్వమువారే తగినశ్రద్ధ వహించి, ప్రజల యాశయములు నుపరీక్షించి, యుక్తాహాములతో బలి చేసియుండిన, యిట్టిది జరిగి యుండెడిది కాదు.

ప్రజలలో నిట్టి కోరికలు పుట్టుటలో నేటివింతయులేదు. ఇవి ప్రతిజాతికిని సహజములగు కోరికలు, న్యాయములగు [illegible]. రాజ్యాంగ నిర్మాణ చరిత్రలో ఒక్కప్రభుని పరిపాలనము (One man's rule) మొదటి మెట్టు మాత్రమే. ప్రజలు [illegible] విజ్ఞానము కలుగుకొలది స్వపరిపాలక విధానము [illegible] జరుపవలెను. లేనిచో ఆ జాతి పరిణామము నాగిపోవును. ఆజాతి యభివృద్ధి నిలిచిపోవును. తమ స్వత్వములను [illegible], [illegible] తమ [illegible] తగినంత శ్రద్ధవహింప జాలనంతవరకే ప్రభువు ప్రజల విషయమున యున్న [illegible] బాధ్యత వహించి, వారి యవసరములను గుర్తించి పూర్తి జేయవలెను. ప్రజలమేలు కొనినపిదప ప్రభువునకా బాధ్యత తప్పిపోవును. ప్రజలే తమ యవసరములను తాము దెలిసికొని, వానిని పరిపూర్తి జేయుటకై [illegible] వారిని వేడుకొందురు. లేదా, వానిని బడయుటకై ఆందోళనసలుపుదురు. ఇట్టిపరిస్థితులలో, ప్రజల యాశయములను శ్రద్ధతో బరీక్షించి, యుక్తమార్గమున [illegible] నడచుటకు ప్రోత్సహించి, యవసరమగు సదుపాయములు చేయుటకై కొనసాగుటయే ప్రభుత్వము వారిపని. అప్పుడే జాతియుచ్ఛస్థితికి వచ్చును. అంతేగాని, ప్రజల యాశయములు నిరసించినను, వానినట్లు ఉపేక్ష వహించినను జాతి క్షీణించిపోవును.

తమ యవసరములను తాము తెలిసికొను [illegible] విజ్ఞానము గలిగినపిమ్మట ఆ ప్రజలకు ఒక్క ప్రభుని పరిపాలన మెప్పటికిని సరిపడదు. అట్టివారికి ఎంత ఉత్తమమైన ప్రభుత్వమైనను స్వపరిపాలనముతో సాటి రాదు. దీనికి కారణము లను, "భారత ప్రబోధము" ను గ్రంథమున రామ్సే మెక్డొనాల్డుగారిట్లు దెలుపుచున్నారు, "ప్రజాహితమునకు [illegible] ప్రభుత్వమున పాలితులు [illegible] బడుదురు. వారు [illegible] పాలితులుగ [illegible] కార్యకర్తలుగ [illegible]. వారి వాఙ్మయము, వారి కోరికలు [illegible] వ్యక్తీకరణము వారు యమగుదురు వారు కేవలము అనుకరింప గలరుగాని స్వయముగ సృష్టింపజాలరు."

బ్రిటిషు పరిపాలనమున ఇండియా కిట్టి దుస్థితియే వాటిల్లినది. వికాసమొందిన ప్రజల శక్తులను, ఆశయములను ప్రభుత్వమువారు సానుభూతితో ప్రోత్సహించి, వానిని జాతీయ [illegible] పథముల నడుపనిచో, దేశీయ సంస్థానములకు గూడ నిట్టి దుస్థితి గలుగును.

ఇదిగమనించియే, శ్రీనిజాము ప్రభువువారు మన రాష్ట్రములో నొక శాసనసభను నెలకొల్పిరి. అందు ఒక జాగీరుదారుని, ఇద్దరు వకీళ్లను నియోగించి, ప్రజాప్రాతినిధ్య సూత్రము యొక్క బీజములను నాటిరి. ఈ సూత్రమున కింకను వ్యాప్తి నొసగుటకై [illegible] ఫసలీలో సర్ ఆలీ ఇమాముగారిని అవసరములు [illegible] సంసిద్ధపఱచ నాజ్ఞాపించిరి. [illegible] ఫసలీలో శాసనసభా సంస్కరణము విచారణసలుప నొక కమిటీని నియమించిరి. [illegible] ఫసలీలో బారిస్టరు [illegible], శాసనసభలో ఈ విషయము [illegible], [illegible] ప్రధాన మంత్రిగారు సానుభూతితో నాలోచించెదమని సెలవిచ్చిరి. కాని నటినుండియు, ఏ కారణముచేతనో యిట్టి చర్యయు గైకొనబడలేదు. ఈ విషయమున, స్వపరిపాలనము నిర్వహించుటకు తగినశక్తి సామర్థ్యము లున్నవారని ప్రజలకట్టి యధికారమిచ్చుట సరియగునని ప్రభుత్వమువారి యభిప్రాయము యుండవచ్చును. ప్రజల క్షేమమునకై, ప్రభుత్వమువారట్లు [illegible] [illegible] ఆలోచించుట [illegible] మే [illegible] [illegible] సూత్రము [illegible] [illegible] పలువురు [illegible] చేత్తల [illegible] మేము వినయపూర్వకముగా నివేదించు కొనుచున్నాము. సుప్రసిద్ధ ఆంగ్ల విద్వాంసులగు మెకాలే, మార్లే, మిల్లు [illegible]; రాజకీయ [illegible] గ్లాడుస్టను [illegible]; ప్రాచ్య పరిపాలనా విధానములను [illegible] గుర్తెఱిగిన అమెరికను పండితుడగు [illegible]; జన్మచే [illegible] వేత్తయగు [illegible] గారును: ఈ విషయమున నొక్కటే నొక్కి వక్కాణించుచున్నారు. ప్రజలు తమ స్వత్వముల [illegible] గుర్తెఱిగిన, వానిని నుపయోగము చేయు [illegible] నుండుటకై వారికి విజ్ఞానము గలుగవలెనని కోరుట న్యాయమే. కాని స్వపరిపాలక విధానము గూర్చి ప్రజలను విజ్ఞానవంతులగగాని, సుశిక్షితులుగ

గాని చేయవలెనన్న యిది పద్ధతికాదు. మెకాలే యిటులనుడువుచున్నాడు:—

,,తాము సుగుణవంతులుగను, బుద్ధిమంతులుగను అభివృద్ధి నొందువఱకు స్వాతంత్ర్యము కొఱకు వేచియుండవలెనన్న, ఆ ప్రజలు కలకాలమట్లు వేచియుండవలసినదే”.

ఈతరానిదే, నీటిలోనికి దిగనని పట్టుపట్టి కూర్చున్నచో ఆతనికి ఈత వచ్చుటెట్లనియాతడు ప్రశ్నించుచున్నాడు.

గ్లాడుస్టను మంత్రి పుంగవుని యభిప్రాయముకూడ నిట్టిదియే ఐయుండెను. సుశిక్షణ లభించువఱకు [రాజకీయ] స్వాతంత్ర్యము నాపియుంచవలెననెడి సిద్ధాంతము కేవలమక్రమమయినదనియు, అసత్యమయినదనియు, ఆతడు తనయవసాన కాలమువఱకు విశ్రాంతి లేక బ్రిటిషువారికి బోధించుచుండెను.

విఖ్యాత చరిత్రకారుడగు మార్లేయభిప్రాయమిది:—

“నిరంకుశ ప్రభుత్వము క్రింద (ఒక్క ప్రభువు పరిపాలన క్రింద గాని) గడపవలసిన ప్రతి సంవత్సరము, ప్రతిమాసమును ఆ సంఘము నంతకంతకు స్వతంత్ర రాజ్యాంగ విధానమునకనర్హులుగ జేయును. స్వాతంత్ర్యమే ప్రజలను స్వాతంత్ర్యము ననుభవించుటకు తగిన సమర్థులుగ జేయును.”

ప్రజాపరిపాలనము లేని రాజ్యములలో దేశభక్తి ప్రబలజాలదు. ఇది నా దేశము నెడి గర్వము, అభిమానము ప్రజల హృదయములో ప్రజ్వలింపజాలదు. ఈ విషయమునే జాన్‌స్టూవర్టుమిల్లు ఇటుల విశదపఱచుచున్నాడు.—

,,ఒక నిరంకుశ ప్రభునిచే పరిపాలింపబడు దేశములో నొక్కడే దేశభక్తుడుండును. అతడా నిరంకుశ ప్రభువే”

భారత దేశమునుగూర్చి మాట్లాడుచు

“ప్రజా స్వపరిపాలక జాతికిని అనుభవైక వేద్యమగు నైతిక ప్రోత్సాహము, అనేకము మనకు దుర్లభము”

అని బలికి, దేశ భక్త శిరోమణియగు గోపాలకృష్ణ గోక్లేకూడ నీ విషయమును బలపఱచుచున్నారు.

ఇట్టి సందర్భములో ప్రభుత్వము వారి విధియేమి? ప్రజలకు పరిపాలనా విధానమున పాలొనగుటయే. త్వరలో శాసన సభను సంస్కరించి, ప్రజా ప్రాతినిధ్య పద్ధతిని ప్రవేశపెట్టి, ప్రాజ్ఞ పరిపాలక విధానమును ప్రోత్సాహపఱచుటయే. ప్రజలను ప్రజ్ఞావంతులగ జేయుట కిదియే శ్రేష్ఠమయిన మార్గము. ప్రజలకు చాలిన త విజ్ఞానము గాని అనుభవముగాని లేనని వెనుదీయ నవసరము లేదు. కాన్ల షుర్జు రాజ్యాంగ వేత్త స్పష్టపఱచినటుల,

,,స్వంత బాధ్యతపైని కార్య నిర్వహణమే, స్వపరిపాలనము గఱపుటకు, ప్రశస్తమగు పాఠశాల ఇంతకు మించిన పద్ధతి వేఱొకటి లేదు ఇతర జాతుల యనుభవమును మార్గదర్శకముగ జూపిను చెప్పినను స్వపరిపాలక విధాన తత్వము అలవడదు. అనుభవమే నిజమగు శిక్షణ నొసగును. తదితర పద్ధతులు, ఆత్మ విశ్వాసమును స్వీయ బాధ్యతను బలహీన పఱచి, స్వపరిపాలనా సామర్థ్యమును నిరోధించును. లేదా పూర్తిగ నాశము జేయును”

స్వపరిపాలనకు గడంగువారు

,మొదటి దినములలో స్వపరిపాలన మిందుకు అనర్హతనకగా జరుప నిచ్చును; ప్రమాద వశమున గొప్ప తప్పులు చేయవచ్చును; కాని యీ తప్పులే, వానివలన గలిగిన ముప్పులే వారిని బుద్ధిశాలులుగ నొనర్చును”

శాసన సభాసంస్కార సూత్రమును ప్రభుత్వము వారంగీకరించి నేటికి రెండు సంవత్సరములు గడచినవి. అందుకొఱకై పరికరములు సిద్ధమయి ఆ తేదీలు జరిగి పోయినవి. మొదటి నివేదిక సిద్ధమయి రెండు సంవత్సరములు గడచినవి. రెండవ నివేదిక తయారయి రెండు నెలలు దాటిపోయినవి. తామీ విషయమునుదయాపూర్వకముగనాలోచింతుమని శ్రీమంత్రిగారింతకుముందు రెండు పర్యాయములు వాగ్దానము జేసియున్నారు, ఎప్పుడీ కోరికలు సిద్ధించునాయని ప్రజలు ఆతురతతో ఎదురు చూచుచున్నారు. తాము జేసిన వాగ్దానములను జెల్లించి, తాము పురికొల్పిన యాశలను తృప్తి పఱచి, ప్రభుత్వమువారు రాష్ట్రీయుల కృతజ్ఞతకును, దేశీయుల మన్ననలకును పాత్రులయ్యెదరు గాక!

కేశవ వాచనాలయము: పోలీసు అధికారి చర్య

కొండగల్లులోని వాచనాలయము విషయమున పోలీసు అధికారియొక్క చర్య పత్రికలో వేరొకతావున ప్రకటింపబడినది. „వందేమాతరం” అను దినపత్రిక లాహోరునందు వెలువడుచున్నది. ఇది ఉర్దూ భాషలోని అత్యుత్తమ పత్రికలలో నొకటిగ పరిగణింపబడుచున్నది. మన ప్రభుత్వము వారు, రాష్ట్రములోనికి రాకుండ నిషేధించిన పత్రికలలో నిదియొకటి కాదు. ఇట్టిస్థితిలో స్థానిక పోలీసధికారి దీనిని తెప్పించవలదని వాచనాలయమువారిని శాసించుట చాల శోచనీయము. ఈ అధికారి అచ్చట చదువుకొనుచుండిన పత్రికనుకూడ తీసికొని వెంట గొంపోయెనట!

ఈవిషయమునుగూర్చి కేంద్రసంఘ కార్యదర్శిగారు వ్రాయగనే పోలీసు శాఖాధ్యక్షులు వందేమాతరం పత్రిక నిషేధింపబడలేదని వెంటనే ప్రత్యుత్తరమంపిరి. దీనివలన ఈపత్రికను గ్రంథాలయములవారుగాని వ్యక్తులుగాని తెప్పించుకొనుటకెట్టి యభ్యంతరము లేదని తేలుచున్నది. అనవసరముగా స్థానిక పోలీసు అధికారి వాచనాలయమువారికి తొందర కలిగించెను. ఇట్టి అక్రమములు జరుగకుండ పోలీసు శాఖాధ్యక్షులగు ఆర్మ్‌స్ట్రాంగు దొరగారును, ప్రజాక్షేమంకరులగు వెంటను దొరగారును తమక్రింది యుద్యోగస్థులను హెచ్చరించుట అవసరమని సూచించుచున్నాము.

నిజాం రాష్ట్రాంధ్ర దేశములోని గ్రంథాలయోద్యమమునకు, కొండగల్లులోని పోలీసు అధికారివంటివారివలన ఇదివరకెంతయో నష్టము కలిగినదనునంశము స్వానుభవైకవేద్యము. కాని, మహాఘనతవహించిన శ్రీనిజాము ప్రభువుగారు రాజ్యాంగమునందు మార్పులు చేసి పోలీసుశాఖకు మంత్రిగా కన్నలు వెంటను దొరగారిని సదరునాజముగా ఆర్మ్‌స్ట్రాంగ్ దొరగారిని వారికి క్రిందిఅధికారిగా వెంటను దొరగారిని నియోగించియున్నారు. వీరి పరిపాలనమున, నిర్బాధ విజ్ఞానముల వ్యాప్తికి, పోలీసు శాఖవారివలన ఏమాత్రపు ఆటంకమును గలుగదని మేమాశించుచున్నాము. వెంటను దొరగారు త్వరగా కేంద్రసంఘమునకు ప్రత్యుత్తరమంపి తమ యభిమానమును న్యాయబుద్ధిని ప్రదర్శించిరి. ముందెచ్చటనైన గ్రంథాలయ విషయమున ఇట్టి యక్రమములు జరిగినచో గ్రంథాలయాధికారులు వ్రాసికొని న్యాయము బడయుదురుగాక!

స్థానికవృత్తాంతములు

సంస్థానముల విడుదల

హాషిం యార్ జంగ్, టాస్కర్ గార్లయొక్క కమిటీ సిఫార్సుపై ఈ క్రిందివారి సంస్థానములు కోర్టు ఆఫ్ వార్డ్సునుండి విడుదల చేయబడినవి:—రాజా రాయరాయాన్, సయ్యద్ హుసేన్ అలీఖాన్, వెంకట్రావుగారు, దేశముఖు నుడిమేల, రౌనఖాలీ ఇబ్రాహీం అలీఖాను, మహమ్మదలీ ఖాను, జమాల్ అలీ, ఇఖ్తెసాముద్దౌలా, ఖాదరుద్దౌలా, ఫయాజ్ అలీఖాన్, సారష్ జంగ్, హామిల్ జంగ్, షహాబు జంగు, అజ్మత్, జంగు.

నైజాము బిరారు నివ్వమని కోరిరి

శ్రీ ప్రెస్ ప్రత్యేక విలేఖరి బరోడా మహారాజాగారు ఖాతియావారును కోరినట్లు శ్రీ నైజాము బిరారును వాపసివ్వ మన్నట్లు అడిగిరని తెలుపుచున్నారు

మాచిలీపట్నం రేవు

మాచిలీపట్టణపు రేవు తిరిగి నైజాము ప్రభుత్వము వారి కిచ్చునటుల చేయవలెనని భూమాధ్యాయ శాఖా మంత్రులుగారు ప్రెంచిగారిని కోరుటవలన వారు ఇంగ్లాండునందు దీని గురించి ప్రయత్నించు చున్నారని తెలియుచున్నది.

బిరారు వాపసు చేయుడు

ఒట్లరు కమిషన్ వారు ఇచ్చుటకై వచ్చినపుడు నైజాము ప్రభుత్వమువారు బిరారు తమ కివ్వమని కోరిరని తెలియుచున్నది. ఐన బిరారీయులు ఇందులకు సమ్మతింతురా?

కేంద్ర సంఘ సభలు

నిజాం రాష్ట్ర కేంద్రసంఘ ఆంధ్ర సభలు మే నెలయందు జరుగనున్నవని తత్సంఘ కార్యదర్శిగారు వ్రాయుచున్నారు

మహిళా కళాశాల

హైదరాబాదు సంఘ సంస్కార మహాసభా తీర్మానము ప్రకారము ఇచ్చట ప్రొఫెసర్ కర్వే (పూనా) గారి మహిళా కళాశాల వలె నొక మహిళా కళాశాల మే నెలయందు స్థాపింప బడును ఇందులకై తగు ప్రయత్నములు జరుగుచున్నవి.

మునగాల రాజాగారు

ఏప్రిల్ ౧౦ ఆదివారము నాడు ఇంగ్లాండునందున్న పయనమైరని అసోసియేటెడ్ వార్తా సంఘము తెలుపుచున్నది

హైద్రీగారు

శ్రీ నైజాముగారి ఫర్మానా ప్రకారము డాక్టర్ హైదర్ నవాజ్ జంగ్ గారి ఉద్యోగ కాల పరిమితి మరిరెండు సంవత్సరము హెచ్చింపబడెను

మహారాజా బహద్దూర్ గారు

ఏప్రిల్ ౧౩ తేది బుధవారము నాడు ప్రొద్దున ౯ గంటలకు మహారాజా సర్ కృష్ణ ప్రసాద్ బహద్దూర్ గారు హైదరాబాదు దక్కను గాజా ఫ్యాక్టరీని ప్రారంభించి తమయొక్క ఆశీర్వాదమును వెల్లడించిరి.

సదరు అదాలతు సూబె మెదకు

అదాలతుశాఖ యొక్క సదరుల్ మహాం గారి రాక

౧౧ గంటలయినను కచేరికి నాజిం సాహెబు గారు రాకపోవుట

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు నగరములోనిక స్టేషనుండి రోడ్డుపైన ఉన్న సదరు అదాలతు మెదకు కచ్చేరీకి నిన్నటిదినము ౧౧ గంటలవేళ అదాలతు శాఖకు సదరుల్ మహాము గారగు నవాబు అమీనుజంగు బహద్దరు దయచేసిరి. వారు ముందుగా ఎవరికి తెలుపకుండనే వచ్చిరట. వారు కాంపౌండులో మోటారు బండిదిగి మాటిగా న్యాయస్థానవేదిక (ఇజ్లాసు) పైకి నడిచివచ్చిరి. కాని అచట నాజము గారు లేరు. పకీళ్ళు మాత్రము అనేకులు లేచియుండిరి. అంతట నవాబు సాహెబు గారు తమ జేబునుండి గడియారము తీసిచూచుకొని, వెంటనే గోడపైనున్న పెద్ద గడియారము వైపు దృష్టినిసారించిరి. దాదాపు ౧౧ గంటలవేళయై యుండుటయు నాజిముగారు ఇంకను స్వస్థానమునకు రాకుండుటయు గాంచిరి. ఇంతలో భృత్యులు నాజిం సాహెబు గారి గది (చేంబరు) లోనికివెళ్లి సంగతిని నివేదింపగా, వారు వెంటనే తాము కూర్చుండవలసిన వేదికపైకి వచ్చిరి. అప్పుడు నాజిం గారికిని సదరుల్ మహాం గారికిని ఈక్రింది సంభాషణ జరిగెను:—

సద:—మీరు నేటిదినము చేయవలసిన విచారణ పనిపూర్తి చేసితిరా?

నాజి:—నేనిదినమున ఫైసలా (తీర్పు) వ్రాయుచున్నాను

సద:—ఈతీర్పు వ్రాయుట ఎప్పుడు పూర్తి అగును?

నాజి:—సుమారు రెండు కొట్టువరకు.

తరువాత నాజిము సాహెబు గారు సదరుల్ మహాం గారిని కుర్చీపైన కూర్చుండ వేడిరి. కాని వారందున కంగీకరించక, "మీరు ఫైసలా వ్రాయుచునేగా నేను ఇక్కడ కూర్చుండిన ఉపయోగమేమి?" అని చెప్పి వెడలి మోటారుబండి యెక్కిరి. నాజిము సాహెబు గారు వారిని వీడుకొల్పి యథాప్రకారము తమ గదిలోనికి వెళ్లిపోయిరి. వకీళ్లు తమ మొకద్దమాల తారీఖులు మార్పించుకొని ఇండ్లకుబోయిరి. సదరుల్ మహాం గారు రాకుండినచో, నాజిం సాహెబు గారు రెండవ (౧—౨) కొట్టునకు ఎక్కువ చూచి తరువాత ఇండ్లకు పోవలసిన వారై యుందురు. ఇది దాదాపుగా ఆచారమై పోయినది. కాని నిన్నటిదినము మాత్రము ఒకగంట ముందుగనే విముక్తి లభించినది

సారస్వత మందిరము

అస్తమయము

కె. అన్నమ రాజశర్మగారు

అరరె! కాలవైచిత్ర్య మెవ్వరికినైన
తరమె యూహింప పరిణామసరణిక తన
చీకటివెలుంగుల గ్రాకట వసించుచుండ,
అమృతము విషంబుగా మారు టబ్బురంబె
ఆంధ్రసామ్రాజ్యమా! నీ ప్రకాశాతిశయము
పొరలు తిమిరంపు వెల్లువం బూడిపోయె,
నామమాత్రావశేషమైనాశ మొందె
విజయనగరంబు దోఁచు స్మృతివీథి నేఁడు.

భారతీసుందరీవాస భవనమనఁగ
కవికులంబుల గానంబు గ్రాలుచోట,
ఝల్లికాగోష్ఠికాధ్వనుల్ చెవులఁ గూరు
ప్రేతకీలల సృష్టి నీరు చర్లించునటుల.
సరసకావ్యాలతావళుల్ సాగిపెట్టి
యుండ నానాము మకరందా! శోభమాయె,
ముండ్లకుబ్బులు నిండుగా మొలచియుండె
పూర్వవిభవంబు తమలోన పొదిగియుండ
కృష్ణరాట్సార్వభౌముండు కీర్తిధనుఁడు
మూరు రాయరగండఁ డేమూలనుండె?
కాలతటినీతటంబులఁ గాసి బడదె
యహితరాజన్యభయదపాదాంకపంక్తి.
తిమ్మరుసు ముఖ్యులగు ధీరవరులు
మంతనమ్మునరించిన సభామందిరములు
గబ్బిలములు దివాంధముల్ కాపురంబు
సలుపునట్లాయె విధివ్రాత తలఁపనశమె!
తలఁప నేటికి నీమాట తల్లికోట!
కారణము నీవె యిమ్మహాఘోరదశకు
ప్రజనంబులు విహరించు భూములందు
సత్త్వ నికరము స్వైరకీపంచఁదలఁచు!
ప్రథితవైభవ కళ్యాణ భరితమైన
పత్తనంబొక్క పెట్టున పాడువడఁగ
జీర్ణభిత్తికలత్యంత చింతఁ బొందు
కవిమనోవ్యక్తమృతుల గానమెత్తి
కరకుతుపాకిలకు జయంబు కలిగినంత
చితులనెందరు వేచ్చరో సతులు మాన
రక్షణార్థంబు, సంగ్రామరంగమందు
వీరస్వర్గమ్ము జేరిన ప్రియులగలియ.
అల్లదె! తుంగభద్రయు నధికదుఃఖ
కథల నరోరుచ నిజతరంగంబులందు
పదిలమొనరించి రేబవల్ పాడుచుండె
కఠినచిత్తంబులైనను కరగిపార.
విశ్వచరితాంబరంబున వెలుఁగుచుండె
చరితనక్షత్ర గుచ్ఛంబు సరణిమాతృ
దేశభక్తుల సత్కీర్తిదీప్తులవిగొ!
పీఠికివాలు గుండియల్ ప్రిదిలిపడఁగ.
ఆంధ్రసామ్రాజ్యమార్తాండుఁ డస్తమింప
ధ్వాంతపటలంబు గవిసె దిక్తటులనుండి
కాలమెప్పుడో స్వాతంత్ర్యకాంతిఁ జూపి
దాస్యబంధంబు సడలించు తరణి రాఁగ.

పాడగలను నేను

పెమ్మరాజు రాజగోపాలముగారు

పాడగలను నేను భావాల తేలి
ఆడగా నేర్తునే నానంద మొప్ప—
ఈ విశాలోర్విపైనుండి ఆ నీల
విపులగగనాంతరాళము లిపుడునిండ
నశిల ప్రతిధ్వానములు ఘుమించ దివ్యఘణతి
మానవులలోని దేవత్వ మహిమ గూర్చి
లోకమునునున్న యా స్వర్గలోక మహిత
సౌఖ్యసంధానమును గూర్చి సాహసముగ
క్రమతరముగా నత్యుచ్చకంఠమెత్తి
పాడగలను నేను భావాల తేలి
ఆడగా నేర్తునే నానంద మొప్ప—

*   *   *   *

హృదయకుహరాల మారుమ్రోల విమరమోవు
మృదుల భావాల రాగాల కదిపి లేపి
జాతి యలసత్వబంధాలు సడలిపోవ
దివ్యతరమైన స్వేచ్ఛా పదీప్తి పైకి
కళలవిరజిమ్మ దిక్కుల కలయఁ గాక
సర్వమానవ భ్రాతృత్వ సరణి గూర్చి
పాడగలను నేను భావాల తేలి
ఆడగా నేర్తు నే నానంద మొప్ప—

(సుజాత)

ఆశ

నమ్ముదాల వేంకట రాఘవాచార్యులు గారు

భిదురకఠిన శిలావేది పదము మోపి
చెలియ! గడె నేవు గౌరవించితివొ? లేదొ
చిప్పిలుచునుండె నీ వక్ర స్నేహకలిత
పరమ మాధుర్యగుణము నిష్కటికిఁ గూడ.
అమృతహృదయమునుండి మహార్ద్రగీత
లొక్కడో రెండొ వినిచి నీ వుందు; నేర్చు
కొనినదో యేమొ యెవ్వి విపంచిని నెలయించి
వినిచి కవలించు నాయుది విశ్వవీణ.
ఒకనిమేషములోనె త్వమజ్ఞాతను
ఎంతలము కొంట నేర్చిన దేఁటియాయ
మానలేదాయె నేటిక నూసగతిని
హృదయమును జించి కరచి పాడుచుంట
నోచుకొన నేస్నైతి దీనుఁడను సిదు
మృదుపదంబుల నాస్వాదఁ బరుపు
నమృతగీతల విని చెవులార నిఁక యు.
నా కెలఁభియించియున్న నానందలోక
నలలితో ధ్యానఫలన స్వైరమధుర
గీతములఁ బాడి జగతి నోహింప గలుగు
దేమొ యిటువలె హృదయేశ్వరీ!—

కృతజ్ఞతావందనము

శ్రీ శేషాద్రి రమణ కవులు

ఉ. వీరవిహారరంగమని
విశ్రుతికెక్కిన యాంధ్రభూమిలో
బారుపిగా నొనర్చి, రస
వత్తరముంచును జేగుగొన్న సం
గారపుఁ దెల్గు గాస పలుకల్
లిఖియింపఁగ మాత్రభాషగాఁ
గూర్చిచితయ్యనాకు నిన
గొల్తుఁ గృతజ్ఞతా భక్తవత్సలా!

ఉ. నన్నయభట్టువంటి కవి
నాథులు తిక్కనాదివోలె వీరభా
వోన్నత కావ్యకర్తలు
రసోచిత సత్కవితా వ్యాసి పో
తన్న మొకల్లలట్టి కవి
ధన్యులచేతఁ బునీతమైన యీ
పున్నెపుఁ దెల్గు దేశమునఁ
బుట్టితి ధన్యుఁడ భక్తవత్సలా!

*   *   *   *

ఉ. వీరుల వేఁడి రక్తమిట
వెల్లువగాఁ బ్రవహించె, నిందె వి
ద్యా రుచిరాత్ములౌ సుకవి
ధన్యులు భాషనలంకరించిరి
భారతభూమియందె ధర
నెంతయుఁ జన్మమునొందుటనన్
జారుని జేసినట్టి నను
బ్రస్తుతిఁ జేయుమి భక్తవత్సలా!

(సుజాత)

నేలకొండపల్లి

ఉత్తర గోగ్రహణమునాటి ముచ్చటలు

విరాటరాజుగద్దె—కీచకుల గుండ—భీముని ప్రొయ్యి

దూపాటి శేషాచార్యులు

ఖమ్మము మెట్టునకు దక్షిణముగా నున్న రోడ్డుపై ౧౨వ మైలున నున్నది. గ్రామములో ప్రవేశించుటకు బూర్వము తటాకమొకటి గానవచ్చును. రోడ్డునకు ప్రక్కన "గాడుబావి" యని పిలువబడు నొక పురాతనపుబావి యున్నది. దీనిని మిగుల నారోగ్యమైనదిగ నెంచెదరు. పూరిలోని వారెల్ల మంచితీర్థమున నుపయోగింతురు. ఆటిబావులు పమ్మి, రాజేశ్వర పురము మొదలగు సమీప గ్రామములయందు గూడ గలవు. ఇచ్చటివారే శాపినిగతించి "గాడుబావిపయఃపానం, వేణు(రాజ) గోపాల దర్శనం, కొండపల్లి నివాసంచ, త్రయంత్రైలోక్య దుర్లభం" అను శ్లోకమునుకృతముగ వాడుచున్నారు. దీనికి పడమరగా సమీపమున నొక మట్టికోట శిథిలావస్థ యందున్నది పూర్వమీకోటయందు వెలమవారుండి, యీప్రాంతములకు దొరతనము చేయుచుండిరట. ప్రస్తుతి మా౦సము వామావశేషమై "కంకిపాటి" వారను నియోగి బ్రాహ్మణుల దొరతనమున నున్నది. గ్రామమధ్య రోడ్డుపై నొక పెద్దరాతి ద్వారమును, ప్రక్కన రెండు చిన్న ద్వారములును నుండి, నిన్న నేడు ప్రక్క ద్వారములు పడిపోయిన చిహ్నములు మాత్రము కనబడు చున్నవి ఇట్టిద్వార మింకొకటి యాగ్నేయమూల నుమారు రెండుమైళ్ల దూరములో నున్నది. దానిసమీపమున "విరాటరాజుగద్దె" యని పిలువబడు ఒక పెద్ద మట్టిదిబ్బ గలదు. దానియందు త్రవ్వినప్పుడు కొన్ని పెద్ద యిటుకరాళ్లు మాత్రము బయలు పడినవని చెప్పుచున్నారు ఆ ప్రదేశమును త్రవ్వించినచో చరిత్రా ప్రసిద్ధ ప్రబోధ పదార్థములు గానరాగలవని నమ్మిక గలదు. అచటికి దక్షిణము గానగా మారికే దూర్వున నొక చిన్న యప్పయు నృసింహ స్వామ్యాలయమును గలదు ప్రక్క నొక చిన్న యేటికి బంధము కట్టి నీటిని యుపయోగించుచున్నారు ఆ బంధము పూర్వకాలపు నున్నపు బనిచే మోటుగనున్నను, మిగుల బలముగను చెక్కు చెదరకున్నది ఆ ప్రక్కను "కీచకల గుండె" యని చెప్పబడు నొక పల్లముగలదు. అజ్ఞాతవాసమున భీముడు వధించిన కీచకుల నిసలమున బూడ్చి వేసిరని ప్రజలనుకొనుచుందురు. పూర్వమీ పల్లము మిగుల లోతు గలదె యుండ్య, నేటికి భూమట్టము నకు బూడియున్నది. సమీపమున గచ్చుతో గట్టబడి సుమారు పదెనిమిది గజముల పొడవును, ఒకగజము వెడల్పుమ గల గాడియున్నది దీనిని "భీముని ప్రొయ్యి" యని పిల్చుచున్నారు. వా బలవాడైన భీముడీ ప్రొయ్యియందు, అజ్ఞాత వాసమున వలలుడుగా వండెనట్లు చెప్పుదురు. ఇకను దూర్పు రెండుక్రోసుల దూరమునను న్న బాణా పురమున ధర్మరాజాదులు విరటుని గోవ్వ వచ్చుచు బాణము లుంచిరనియు, అందుచే నాటినుండి బాణా పురమను పేర బిలువ బడుచున్నదనియు. ఉత్తరమున క్రోసెడు దూరమున గలగోకినేపల్లియందు అర్జునుడుత్తర గోగ్రహణమున గోవుల మరల్చెననియు, దీనికి సమీపమున గువ్వల గూడెము కడ శత్రువులు గుంపులు గూడిరనియును, ముజ్జగూడెమునం దిపుకత్తుల వారును ముచ్చట లాడిరనియును భారత కథాను గుణ్యముగా గొప్ప జనశ్రుతి గలదు. ఇందులకు సాదృశ్యముగా గ్రామ మధ్యమునగల ఉత్తరేశ్వర స్వామి యాలయమును గట్టించి యందలి శివలింగమును దనపేరుతో విరటుని కొడుకగు నుత్తరుడు ప్రతిష్ఠించినాడనియు, అది ప్రబల దృష్టాంతర మనియు, నగరముల కోటగుణ్యముగా దెనవాకొన బడిన విరాటరాజు గద్దెయనునది విరటుడు సింహాసన మధిష్ఠించు కొలువుకూట ప్రదేశమనియు నమ్ముచున్నారు కాని చరిత్ర కాగలీయాధారములే విశ్వసింప నవకాశమగుట లేదు. యథార్థమును గనుగొనుటకే యుపకరణములు చాలవు.

గ్రామమునకుమధ్య "విరాటాంధ్ర భాషానిలయ" మను పేర నొక గ్రంథాలయము గలదు ఈ భాండారమునకు రెండుశాల్లు గలవు. ప్రస్తుత మంత రువు పడియున్నను బూర్వమున నిదియు గొంత ప్రచారమున నున్నదియే. గ్రామస్థులకు దీనియందే మాత్రము అభిమాన మున్నటుల లేదు. గింప్రారి శ్రీరామరావుగారను నొక వకీలుగారు దీని కార్యదర్శిగా నున్నారు వారంతయో యభిమానము గలవారు. కాని పురజనుల ప్రోత్సాహము లేకుండుటయు, ద్రవ్యాభావము గలుగుటయును గారణములుగా వీరేపనియు నొనర్ప జాలకున్నారు. గ్రామమునకు వెలుపలనున్న శాసనముల రెంటిని గొనివచ్చి కార్యదర్శిగారీ గ్రంథాలయపు ద్వారమున కిరుప్రక్కల నాతి యుంచిరి మేమా రెంటి ప్రతి బింబముల దీసికొంటిమి

మఱియు నా డా గ్రామమునగల తాళపత్ర గ్రంథముల శోధించితిమి కాని యవి వైదిక సంబంధ గ్రంథములగుట నంతగా నుపయోగింప వియ్యెను పెండ్యాల కృష్ణయ్యగారి యింట "జాతక రత్నాకర" మనునొక పద్యకావ్యము లభించెను కేవలరాంపాజారీయనువారు తాము పాల్వంచ తాలూకాలో నాకరికడనున్న గ్రంథమునకు బ్రతి వ్రాసికొనిన "ప్రతాపరుద్ర చరిత్ర" మను వచన గ్రంథమును, వల్లకొండ మండలమునగల శాసనాంకితముల గ్రామముల దొరతనముల వివరించునట్టి వ్రాతప్రతి గాగితముల గొన్నిటి నొసంగిరి.

ఉత్తరునిచే ప్రతిష్ఠింప బడినదను జనశ్రుతిగల యుత్తరేశ్వరుని యాలయము గ్రామమునకు మధ్యభాగమున నున్నది ఇది మిగుల పురాతన కాలమున గట్టించినది సున్నపు బని యేమాత్రమును లేక రాతిరాయి తాపడము చేయబడి యున్నది. పూజాదులు జరుగుచు మంచి స్థితియందున్నది. ఈ యాలయమునకు సమీపముగా నొక విష్ణ్వాలయ మున్నది ఇది కొలది కాలము క్రిందట గట్టింప బడినది దీనియందు సాయంకాలమున బ్రాహ్మణ యువకు లెల్లరును శ్రీభజన చేయుచుందురు

గ్రామమునకు నుత్తరమున రెండు పెద్ద రావిచెట్లున్నవి ఒక చెట్టున కెదురుగ మర్రిబడి యాంజనేయ నాయకుడు పైనిలువ బెట్టిరి ఆంజనేయుని ప్రక్కగా నొకటి రెండు లింగములు గూడ గలవు. ప్రక్కనున్న రెండవ చెట్టు క్రింద శిథిలమై పడిపోయిన గోడలు గల గ్రామశక్తుల గుళ్లున్నవి అశ్వత్థ వృక్షములు మిక్కిలి లావుగలిగి తమ వృద్ధదశను వెల్లడించు చున్నవి. ఈ యూరు కట్టపై పురాతనమైన నిమ్మ వృక్ష మొకటి యున్నది అది పురాతన కాలము నుండి యానీతియందే యున్నదని యచ్చటి వయోవృద్ధు లెఱింగించి యున్నారు.

శాసన శిలలు గలవని తెలిపిన ప్రదేశములకు వెళ్లి, ఎంతో కష్టముతో బాగుచేయించి పరీక్షించగా నవి యన్నియు శాసనములు గాక పొలిమేర రాళ్లే యగుట శ్రమయే మిగిలెను.

ప్రభుత్వావసరములు పూర్తి జేయుదుము.

ప్రపంచము నందన్ని సంస్థలును డాడ్జి బ్రదర్సు కమ్పెనీ బండ్లను ప్రశంసించును. ఈ కాలములోని క్రొత్త ఫ్యాషనులకును, రాబోవునట్టి వస్తు శాస్త్రకారులోని కేపుకొనునదియు. ఇంజను శాఖ వారును అన్ని రీతులా యంత్ర ఇతర ప్రముఖ్య శాఖలయందు బండ్లను వాడవలెనని చెప్పిన తర్క-వమే.


బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేలగలదు. అందువలన ఇతర రకముల బండ్లకన్న డాడ్జి బ్రదర్సు కమ్పెనీ బండ్లు చాల మన్నికైనవియును, తక్కువ వ్యయమునకే లభించునవియు, అని చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారు మాకు తెలుపుకొనవలెను. వివర విలాసమునకు వ్రాయవలయును.

బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౭౨, ౧౬౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్.)

టెలి గ్రాము — బొంబాయిట్ ప్రెస్సు.
టెలిఫోను నం. ౨౧.



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS MOTOR CARS

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దఱు తెనుగు కంపాజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము
త్రూపుబజారు
హైదరాబాదు

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
త్రూపుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౪

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.